# 7

# వివాహమును గూర్చిన దేవుని ఆదేశాలు

# అవసరమైన సంఘం

## (1 కొరింథీయులకు 7:1-40)

కొరింథీ సంఘం భాదించు ప్రశ్నలడుగుతూ పౌలుకు ఉత్తరం వ్రాశారు. "మీరు వ్రాసిన వాటి విషయము" అని పౌలు అన్నాడు (7:1). పత్రికలోని తదుపరి భాగంలో యితర ప్రశ్నలను అడుగుటలో యిలాంటి పదప్రయోగాలనే ఉపయోగించాడు.[1]

ఏడవ అధ్యాయంలో ఈ ప్రశ్నలకు జవాబు యివ్వడానికి ప్రారంభించాడు. వాటిని వాక్య భాగంలో ప్రత్యేకించి సూచించలేదు. "ఇప్పటి ఇబ్బందినిబట్టి" (7:26)[2] కొరింథీ సహోదరులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. క్రైస్తవులు వివాహం చేసుకోవాలా లేక వద్దా అనే విషయంపై పౌలు యొక్క సలహా వారికి కావాలి. వివాహపు జంటలోని ఒకరు క్రైస్తవులైయుండి మరొకరు క్రైస్తవులు కానియెడల వారు ఏమి చేయాలో తెలియక గందరగోళంలో ఉన్నారు.

### "క్రైస్తవులకు సామాన్యంగా వివాహమును గూర్చి ఏమిటి?" (7:1–11)

**"అవినీతి జరుగకుండుటకు వివాహం చేసుకొనుడి" (7:1–9)**

వివాహము అవినీతిని నిరోధించును అని పౌలు మొదటిసారిగా తెలిపాడు (7:1–9). అపొస్తలుడు సామాన్య మార్గ సూచనలను యిచ్చాడు: "స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు" (7:1). ఒక పురుషుడు ఒక స్త్రీతో సన్నిహిత సంబంధము లేకయుండుట అతనికి మంచిది; మరో మాటలో చెప్పాలంటే పురుషుడు వివాహము చేసుకొనకుండుట మంచిది.[3] అయితే, జారత్వము జరుగకుండునట్లు "ప్రతివానికి సొంత భార్య యుండవలెను, ప్రతి స్త్రీకి సొంత భర్త యుండవలెను" (7:2). అవినీతిని నిరోధించుట, వివాహానికి ఒక కారణం.[4]

భార్య భర్తలిరువరు ఒకరియెడల ఒకరు "వారి ధర్మములను నడుపవలెను" (7:3) అంటే, ఒకరికొకరు లైంగిక కోరికలను తీర్చుకొనవలెను. వివాహములోని జంట ఎవరు కూడా తమ సొంత శరీరములపై యజమానత్వమును కలిగియుండకూడదు. ప్రార్థన నిమిత్తం తప్ప, ఉభయుల సమ్మతి చొప్పున తప్ప మరే కారణమును బట్టియూ ఎడబాయకూడదు (7:4, 5).

కొరింథీలోనున్నవారు వారు చుట్టు ఆవరించియున్న లైంగిక అవినీతినిబట్టి క్రైస్తవులు, వివాహితులైనప్పటికి, లైంగిక సంబంధమైన కార్యములలో పాల్గొనకూడదని తీర్మానించారు.[5] ఈ సమస్యకు దేవుడు అనుగ్రహించిన పరిష్కారమేమనగా, "మీరు మనస్సు నిలుపలేకపోయినప్పుడు సాతాను మిమ్మును శోధింపకుండునట్లు తిరిగి కలిసికొనుడి" (7:5).

పౌలు మరలా యిలా అన్నాడు,

నావలెనుండుట వారికి మేలని పెండ్లికానివారితోను విధవరాండ్రతోను చెప్పుచున్నాను. అయితే మనస్సు నిలుపలేనియెడల పెండ్లిచేసికొనవచ్చును; కామతప్తులగుటకంటె పెండ్లిచేసుకొనుట మేలు (7:8, 9).

కొరింథీయులు అవివాహితులైయుండుట మంచిది, అయితే వారు వివాహం చేసికొనినయెడల తప్పేమిలేదు. ఈ సూచనలు "అవివాహితులకు" మరియు "విధవరాండ్రకు" (7:8). అవివాహితులైయుండుటకు అందరికి కృపావరము ఉండదు (7:7), కావున పరిశుద్ధతలో కొనసాగలేనివాడు "మనస్సు నిలుపలేనియెడల పెండ్లి చేసుకొనవచ్చును" అని పౌలు అన్నాడు (7:9).[6]

## "పెండ్లి అయినవాడు, పెండ్లి అయినవానిగానే ఉండవలెను మరియు పరిత్యజింపకూడదు" (7:10, 11)

పెండ్లి అయినవారికి పౌలు గాక ప్రభువే సెలవిచ్చుచున్నాడని క్రైస్తవ జనులకు పౌలు ఉపదేశించాడు (7:10).[7] అయితే వాస్తవానికి భార్య భర్తను విడనాడినయెడల "పెండ్లి చేసుకొనకూడదు లేదా తన భర్తతో సమాధానపడవలెను" (7:11). పౌలు క్రీస్తు ఉపదేశమును సరిగా ప్రతిబింబింపజేస్తూ భార్య భర్తలు పరిత్యజింపబడుటకు దేవుడు ఉద్దేశించలేదని స్పష్టంగా తెలిపాడు (మత్తయి 4:6).

## "వివాహములోని ఒకరు విశ్వాసులై యుండి మరొకరు కానియెడల అట్టి వివాహమును రద్దు చేయవలనా?" (7:12-24)

భార్య భర్తను విడనాడకూడదనియూ మరియు భర్త తన భార్యను పరిత్యజింపకూడదని చెప్పిన తరువాత పౌలు ఒక ప్రత్యేకమైన విషయాన్ని ఆలోచిస్తున్నాడు: ఒక అవిశ్వాసిని పెండ్లి చేసుకొనిన క్రైస్తవుని గూర్చి ఏమిటి?

ఒక క్రైస్తవుడు క్రైస్తవులు కానివారిని వివాహం చేసుకొని కొనసాగవచ్చా? ఎజ్రా నెహెమ్యా ఉదాహరణలు కొరింథీయులను ఆశ్చర్యపరచవచ్చు - అన్యులైన భార్యలను యూదులైనవారు విడనాడవలెను - అవిశ్వాసులైన భాగస్వామినుండి దూరముగా ఉండవలెను (ఎజ్రా 10:10-12; నెహెమ్యా 13:23-30).

## "అవిశ్వాసులైనవారిని వివాహం చేసుకొనిన క్రైస్తవుడవైతే, వివాహములో నిలిచి యుండుము" (7:12-16)

"అవిశ్వాసులైనవారిని పరిత్యజించపకూడదు" (7:12, 13) అనే సారాంశమును ఆ ప్రశ్నకు జవాబుగా పౌలు చెప్పాడు.[8] ఎందుకని? ఏదో ఒక విధముగా, విశ్వాసి వివాహము చేసుకొనినందున అవిశ్వాసులు పరిశుద్ధపరచబడెదరు (7:14).[9] అవిశ్వాసిని వివాహం చేసుకొనుటవలన వారిని క్రీస్తునొద్దకు నడిపించుటకు క్రైస్తవులకు అవకాశం కలుగును (7:16).

ఏది ఏమైనప్పటికి, ఈ ఆలోచన దానికి చేర్చబడినది: "అయితే అవిశ్వాసియైనవాడు ఎడబాసిన ఎడబాయ వచ్చును అట్టి సందర్భములలో సహోదరునికైనను సహోదరికైనను నిర్బంధం లేదు." క్రైస్తవులు "అట్టి సందర్భములో నిర్బంధింపబడలేదని" (7:15) పౌలు

చెప్పుచున్నాడు. వివాహం చేసుకొనుటకు యిష్టం లేనివారిని దేవుడు ప్రోత్సహించుటలేదు.[10] ఈ సమస్యకు Carl Holladay స్పష్టమైన పరిష్కారమును వివరించాడు:

> కొంతమంది వ్యాఖ్యాన కర్తలు "భర్తచేత బంధింపబడలేదు గనుక మరలా వివాహం చేసుకొనుటకు స్వతంత్రులైయున్నారు" అని అంటారు. ఇది సాధ్యమైనది కాదు. మొదటిగా, సందర్భమునుబట్టి, "నిర్బంధింపబడలేదని" చదవాలి. రెండవదిగా, ముందు ఒప్పుకొననిదానిని యిప్పుడు అతడు అంగీకరించవలెను (7:11ను చూడుము). విశ్వాసియైనవారు సహవాసమును కొనసాగించుటకు వ్యర్థమైన ప్రయాసము పడకూడదని దీని అర్థం. కారణమేమనగా: దేవుడు మనలను సమాధానముగా ఉండుటకు పిలిచెను. దేవుని రాజ్యమునుబట్టి లేక బయట లోపల ఎవరు కూడా గందరగోళములో జీవించుటకు దేవుడు ఉద్దేశించలేదు.[11]

### "అవిశ్వాసితో ఉన్న క్రైస్తవుడవైతే ఈ ఉదాహరణలకు స్పందించు" (7:17-24)

ఒంటరిగా ఉండవలెనని పౌలు ఎవరికి సలహా ఇవ్వలేదు. క్రైస్తవుడు అగునప్పుడు ఉన్న స్థితిలోనే ప్రతియొక్కరు కొనసాగవలెనని ఆయన చెప్పాడు. పిలువబడిన స్థితిలోనే ఉండవలెననుటకు రెండు ఉదాహరణలను యిచ్చాడు (7:17-24). యూదుడైనవాడు (సున్నతిపొందినవాడు) యూదుడుగానే ఉండవలెను. అన్యుడు (సున్నతి పొందనివాడు) యూదుడు కాకూడదు. "దాసుడవై యుండగా పిలువబడితివా? చింతపడవద్దు గాని స్వతంత్రుడవగుటకు శక్తి కలిగినయెడల, స్వతంత్రుడవగుట మరి మంచిది" (7:21) అని పౌలు దాసులకు చెప్పాడు.[12] ఒకొక్క ఉదాహరణ చెప్పిన తరువాత క్రైస్తవులు పిలువబడిన స్థితిలోనే ఉండవలెనని పౌలు చెప్పాడు (7:21, 24).

## "అవివాహితులైనవారిని గూర్చి ఏమిటి?" (7:25-38)

### పరిస్థితిని బట్టి ఒంటరిగా ఉండుట మంచిదే (7:25-38)

పౌలు మరియొక ప్రశ్నకు సమాధానమివ్వడానికి ప్రారంభించాడు: "ఒంటరిగా ఉండువారు వివాహము చేసుకొనవలనా?"

> కన్యకల విషయమై, ప్రభువుయొక్క ఆజ్ఞ నేను పొందలేదు గాని నమ్మకమైనవాడనై యుండుటకు ప్రభువువలన కనికరము పొందినవాడనై నా తాత్పర్యము చెప్పుచున్నాను. ఇప్పటి ఇబ్బందినిబట్టి పురుషుడు తానున్న స్థితిలోనే యుండుట మేలని తలంచుచున్నాను. భార్యకు బద్ధుడవై యుంటివా? విడుదల కోరవద్దు. భార్యలేక విడిగానుంటివా? వివాహము కోరవద్దు. అయినను నీవు పెండ్లి చేసికొనినను పాపము లేదు, కన్యక పెండ్లిచేసికొనినను ఆమెకు పాపము లేదు; అయితే అట్టివారికి శరీరసంబంధమైన శ్రమలు కలుగును; అవి మీకు కలుగకుండవలెనని కోరుచున్నాను. సహోదరులారా, నేను చెప్పునదేమనగా, కాలము సంకుచితమై యున్నది గనుక ఇకమీదట భార్యలు కలిగినవారు భార్యలు లేనట్టును, ఏడ్చువారు ఏడ్వనట్టును సంతోషపడువారు సంతోషపడనట్టును కొనువారు తాము కొనినది తమది కానట్టును, ఈ లోకము అనుభవించువారు అమితముగా అనుభవింపనట్టును ఉండవలెను ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది (7:25-31).

కొన్ని సందర్భాలలో ఒంటరిగా ఉండువారు ఒంటరిగానే ఉండుట మంచిదే, అయితే, వివాహము చేసుకొనినయెడల వారు పాపము చేయరని అభయమిస్తున్నాడు. ఇది ఎందుకు ప్రాముఖ్యమైనదో 26వ వచనం ప్రస్తావిస్తున్నది: "మనము ఇబ్బందుల కాలములో వెళ్లుతున్నాము" (CEV); అంటే వారు "ఇబ్బందిలో" (NIV) ఉన్నారు. "శరీర సంబంధమైన శ్రమలనుండి" (7:28) విడిపింపబడుటకు పౌలు ఈ సలహాను యిచ్చాడు. ఈ "శ్రమ" ("ఉపద్రవం"; KJV) "పిల్లలను కని పెంచటములోను మరియు కుటుంబ బాధ్యతలను నిర్వహించుటలో"[13] అతి గొప్పదిగా ఉండును. ఈ విషయాన్ని తదుపరి వచనాలలో చూస్తాము.

**"చింతనుండి విడుదల కలిగియుండుట మంచిది" (7:32-38)**

శ్రమ కాలములో, క్రైస్తవుడు ఒంటరిగానుండి బాధననుభవిస్తున్నయెడల, ఆలోచించుటకు అతడు ఒంటరిగానే మిగిలియుంటాడు. అతడు వివాహము చేసుకొనినవాడై కుటుంబమును కలిగియుంటే, అతని కుటుంబమంతా ఆలోచించునప్పుడు తోడుగా ఉండును. జీవనోపాది కొరకు ఒక కుటుంబం ఒక క్రైస్తవునిమీద ఆధారపడియున్నయెడల కష్ట సమయాలలో క్రీస్తు పక్షాన ధైర్యముగా నిలిచియుండుటకు యిబ్బంది కరంగా ఉండును. కానీ అతడు ఒంటరిగా ఉన్నయెడల అతని జీవితమునకు మాత్రమే యిబ్బంది కలుగునని యెరిగి ఒంటరివాడు క్రీస్తు నిమిత్తమై ధైర్యముగా ఉండగలడు.

ఈ హెచ్చరికలు క్రైస్తవుని "మేలు నిమిత్తమై" (7:35ఎ) వారిని పౌలు నిర్బంధించటములేదని హామియిచ్చాడు. వారికి సహాయపడే జీవిత విధానాన్ని పౌలు సిఫారసు చేయుచున్నాడు (7:35బి).

ఈ అధ్యాయమంతటిలో ఒకే విషయం పునరుద్ఘాటించుచున్నది: "సాధ్యమైనయెడల వివాహము చేసుకొనవద్దు."

7:1–"స్త్రీని ముట్టకుండుట పురుషునికి మేలు" (అంటే, "వివాహము చేసుకొనక ఉండుట").
7:7–"ఇది నా హితోపదేశమే, … మనుష్యులందరు నావలె ఉండగోరుచున్నాను" (పౌలు వివాహం చేసుకొనక ఉండినట్టు).
7:26, 27–"పురుషుడు తానున్న స్థితిలోనే యుండుట మేలని తలంచుచున్నాను … భార్యను కోరవద్దు."
7:32, 33–"మీరు చింతలేనివారై యుండవలెనని కోరుచున్నాను, పెండ్లి కానివాడు ప్రభువుని ఏలాగు సంతోషపెట్టగలనని ప్రభువు విషయమైన కార్యములు గూర్చి చింతించుచున్నాడు. … పెండ్లియైనవాడు భార్యను ఏలాగు సంతోషపెట్టగలనని లోకవిషయమైనవాటిని గూర్చి చింతించుచున్నాడు."
7:38బి–"కుమార్తెకు పెండ్లిచేయనివాడు మరి బాగుగా ప్రవర్తించుచున్నాడు."
7:40–ప్రభువునందు మాత్రమే పెండ్లిచేసుకొనవలెను. "అయితే ఆమె విధవరాలుగా ఉండినట్టయిన మరి ధన్యురాలని నా అభిప్రాయము."

క్రైస్తవుడు ఎల్లప్పటికి అవివాహితుడుగానే ఉండుట మంచిదని పౌలు ఆలోచించలేదు.

భార్య భర్తల సంబంధమును క్రీస్తునకును సంఘమునకు పోల్చి వివాహము యొక్క తన మంచి అభిప్రాయమును వెల్లడి చేశాడు (ఎఫెసీయులకు 5:23-31). యితర వాస్తవాలు కూడ పౌలు వివాహమును ఆమోధించినట్లు తెలుపుతున్నాయి.

(1) కొరింథీయుల ప్రత్యేక పరిస్థితులకు సంబంధించిన ఆదేశాలు. వివాహమనునది తక్కువ స్థాయికి చెందినదని చెప్పుటకంటె, పౌలు "ఇప్పటి ఇబ్బందినిబట్టి, క్రైస్తవుడు అవివాహితుడుగా ఉండడమే మంచిది" అని అన్నాడు.

(2) వివాహము చేసుకొనుట పాపము కాదు. క్రైస్తవుడు పెండ్లి చేసుకొనుట పాపము కాదని పౌలు పలుసార్లు చెప్తున్నాడు:

7:9-"మనస్సు నిలుపలేనియెడల పెండ్లి చేసుకొనవచ్చును."
7:28-"అయినను నీవు పెండ్లి చేసికొనినను పాపము లేదు"
7:36-"అతడు తన యిష్టముచొప్పున పెండ్లిచేయవచ్చును, అందులో పాపములేదు, ఆమె పెండ్లి చేసికొనవచ్చును."
7:38ఎ-"కన్యకయైన తన కుమార్తెకు పెండ్లిచేయువాడు బాగుగా ప్రవర్తించుచున్నాడు."

(3) "సాధ్యమైతే పెండ్లి చేసుకొనకయుండుము" అని పౌలు చెప్తున్నప్పుడు తన అభిప్రాయాన్ని యిస్తున్నాడు, కానీ ప్రభువు యొక్క ఆజ్ఞ కాదు అని పౌలు అంటున్నాడు. తన అభిప్రాయమని అతడు నొక్కి చెప్తున్నాడు. కొరింథీయులు పెండ్లి చేసుకొనియుండుట మంచిది అని అభిప్రాయపడ్డాడు. పరలోకము వెళ్ళుటకు ఏమి చేయవలెను అను విషయములను అతడు ఆలోచించుటలేదని అతడు వివరించాడు. అయితే అతడు ఏమి ఆలోచించాడో అది వారి జీవితమునకు మేలు కరముగానుండును. విషయాన్ని ఈ క్రింది వచనాలు బలపరుస్తున్నాయి:

7:6, 7-"ఇది నా హితోపదేశమేగాని ఆజ్ఞ కాదు." "మనుష్యులందరు నావలె ఉండగోరుచున్నాను"
7:25-"నా తాత్పర్యము చెప్పుచున్నాను."
7:32, 35-"మీరు చింతలేనివారైయుండవలెనని కోరుచున్నాను"; "మీకు ఉరివడ్డవలెనని కాదు కానీ; మీ ప్రయోజనము నిమిత్తమే చెప్పుచున్నాను."
7:40-"అయితే ఆమె విధవరాలిగా ఉండినట్టయినా మరి ధన్యురాలని నా అభిప్రాయము."

ఈ పరిస్థితిలో పౌలు వివరించి సలహాయిచ్చినవి ఒక ముఖ్యమైన సత్యాన్ని తెలుపుతున్నాయి. కొన్ని విషయాలు తప్పు కానప్పటికి, పాపము కానప్పటికి, వాటిని చేయకూడదని లేక ఇతరుల సలహాను అనుసరించి చేయకూడదని సలహాయిచ్చుటకు మంచి కారణములు ఉండవచ్చు.

### "విధవరాండ్రను గూర్చి ఏమిటి?" (7:39, 40)

తరువాత, పౌలు నాలుగువ ప్రశ్నయైన, విధవరాండ్రలు వివాహము చేసుకొనవచ్చున లేదా

అనేదానిపై జవాబును ఇస్తున్నటుంది. అతడు మొదట సూత్రమును ప్రతిపాదించాడు: "భార్య తన భర్త బ్రదికియున్నంతకాలము బద్ధురాలైయుండును" (7:39ఎ; రోమీయులకు 7:2). వివాహమనేది జీవితాంతమువరకు! "భర్త మృతిపొందిన యెడల ఆమెకిష్టమైన వానిని పెండ్లి చేసుకొనుటకు స్వతంత్రురాలై యుండును" (7:39బి). వివాహ బంధాన్ని మరణము మాత్రమే భంగం చేయును. విధవరాండ్రులు వివాహము చేసుకొనుటకు స్వతంత్రులైయున్నారు. ఏది ఏమైనా, పౌలు ఈ ఆర్హతా మాటలను చేర్చాడు: "ప్రభువునందు మాత్రమే" (7:39సి). క్రైస్తవ విధవరాండ్రు ప్రభువునందు మాత్రమే వివాహము చేసుకొనవలెను – అంటె అతడు లేకా ఆమె క్రైస్తవులను వివాహము చేసుకొనవలెను. NIV తర్జుమాలో, "ఆమె తనకిష్టమోచ్చినవారిని వివాహము చేసుకొనవచ్చు, అయితే అతడు ప్రభువునకు చెందినవాడై యుండవలెను."

అయినను, నేటి కష్టదినాలలో, క్రైస్తవ విధవరాండ్రు ఒంటరిగా ఉండుటయే క్షేమము; పౌలుయొక్క ఆలోచన ప్రకారం, అలా ఉంటె ఆమెకు సంతోషము (7:40). అతడు తన అభిప్రాయాన్ని ఇలా చెప్పుటద్వారా అచరణలోకి తెచ్చాడు, "దేవుని ఆత్మ నాకును కలిగియున్నదని తలంచుకొనుచున్నాను" అని అలంకారిక రూపములో చెప్పాడు. అతడు దేవుని ఆత్మను కలిగియున్నాడని ఎరిగియున్నప్పటికి అతని సందేశానికి స్పందించేలా దేవుని ఆత్మతో వున్న సంబంధాన్ని అలంకారిక రూపంలో వివరించాడు. అతని పత్రిక చదవరులు అతని అభిప్రాయాలను చట్టముగా అంగీకరించరాదని అంటున్నప్పటికి, అతని సలహాను తీవ్రంగా ఆలోచించాలని కొరుతున్నాడు.

## ముగింపు: నేడు సంఘమునకు సందేశం

ఆధునిక ప్రపంచములో ఈ ఆదేశాలను సంఘమునకు మనము ఎలా అన్వయింపచేయగలము?

పౌలు చెప్పినవి అధికంగా మనకు ప్రత్యక్షంగా అన్వయించినవి. నేడు, ఆనాటివలె, అవినీతి జరగకుండునట్లు దేవుడు మనలను వివాహము చేసుకొవాలంటున్నాడు ... వివాహములోని జంటలు ఒకరి యొక్క ఒకరి లైగింక కోరికలను తీర్చుకొనుటకు దేవుడు వివాహమును ఎర్పాటు చేసాడు ... క్రైస్తవునికి వివాహము జీవితాంతమువరకు, అయితే బాగస్వామి మరణము తరువాత తిరిగి వివాహము చేసుకొనుటకు స్వాతంత్ర్యము కలదు – "ప్రభువునందు మాత్రమే." ఆకరిగా, కొన్ని పరిస్థితిలో క్రైస్తవుడు వివాహము చేసుకొనక ఉండుటయే మేలు, అయితే బాహ్య పరిస్థితులను బట్టి క్రైస్తవుడు వివాహము చేసుకొనుటలో తప్పులేదు.

మనము విశాలమైన అన్వయింపును చేయవచ్చు. అనేకమైన గృహాలలో సమస్యలు ఉన్నందున ఈ అధ్యాయం వివాహము మరియు గృహము అనే అంశమును గూర్చి బోధించుట అవసరమని సూచించుచున్నది. సంఘములోకూడా విడాకులనేది సర్వసాధారణము. కుటుంబాలు విడిపోకుండునట్లు చేయాలనుకుంటే గృహము అనే ఆంశముపైయున్న సత్యాన్ని భోధించుటయే దానికున్న ఏకైక మార్గం. అదనంగా, వివాహము, విడాకులు, మరియు గృహము అనే ఆంశాలపై భోధించుటవలన లోకములో గృహాలలో అనుభవిస్తున్న సమస్యలను బట్టి అనేక మంది అట్టి సమస్యలును పరిష్కరించుటలో సహాయపడుతున్న సంఘముయొద్దకు ఆకర్షింపబడుదురు.

## సూచనలు

[1]"మీరు వ్రాసిన వాటి విషయము" అని కొరింథీయులు అడిగిన ప్రశ్నలకు బహుశా పౌలు జవాబును చెప్పుతున్నట్టు స్పష్టమగుచున్నది (7:1; 8:1; 12:1). అతడు 16:1లో కూడా ఉపయోగించాడు, అది అక్కడ వారు కానుకలను గూర్చి అడిగియున్నట్టు చూచించుచున్నది. [2]"ఇప్పటి ఇబ్బంది" (7:26) ఏమిటో మనకు తెలియదు. ఆ ప్రాంతంలోని సంఘమునకు కలిగిన శ్రమను గూర్చినదై ఉండవచ్చునని కొందరు నమ్ముతారు. [3]"స్త్రీని ముట్టకుండుట" అనునది అక్షరార్థమైన తర్జుమా. "వివాహము చేసుకొనకయుండుట పురుషునికి మంచిది" అని NIV అంటుంది. "చేయకుండుట మంచిది" అని చెప్పి జారత్వమును లేక వ్యభిచారమును పౌలు నిషేదించలేదు. వాస్తవానికి "జారత్వమునకు దూరముగా పారిపోవుడు" (6:18; KJV) అని కఠిన మాట లతో చెప్పి పౌలు ఇంతకు మునుపే జారత్వమును నిషేదించాడు. [4]కొందరు నమ్ముతున్నట్లు వివాహములోని పానుపు స్వజాతిని మాత్రమే పుట్టించుటకు ఉద్దేశింపబడినదని అనుట సత్యము కాదు. [5]"ఒకరు నొకరు ఎడబాయకుడి" (7:5) అని పౌలు అన్నాడు. కొందరు దీనిని ఆధారం చేసుకొని తమ సొంత భార్యతో లైంగిక సంబంధమును పెట్టుకొనుటను నిరాకరించుచున్నారు. ఇలాంటి ఆచారం అన్యజనుల పద్ధతిలోనుండి పుచ్చుకొని యుండవచ్చు. (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 159.) [6]"కామాతత్తుపలగుట కంటే" అనేది మూలభాషలో పెండ్లి చేసుకొనుట మేలు అని చెప్పుటకు ఉద్దేశించబడింది. అనేక భాషాంతర పండితులు ఈ పద ప్రయోగాన్ని అంగీకరిస్తారు. [7]"ప్రభువే ఆజ్ఞాపించునది" అని పౌలు చెప్పు ఉపదేశములు ప్రభువు బోధించినవి అని పౌలు అంటున్నాడు. యేసు భూమీ మీద ఉన్నప్పుడు వివాహము మరియు విడాకులను గూర్చి స్పష్టంగా తెలియజేశారు. పౌలు తాను ఉపదేశించినవి తనవని చెప్పినప్పుడు తన చదవరులు తమ జీవితాన్ని మంచిగా మలచుటకు ఉద్దేశించబడినది. పౌలు తన అభిప్రాయాలను దేవుని ఆజ్ఞలతో సమానమని చెప్పలేదు. [8]ఇది పౌలు యొక్క ఆజ్ఞ, మిశ్రిత వివాహమును గూర్చి ప్రభువు తన ఉపదేశములో ప్రస్తావించలేదని పౌలు ముగించాడు (మత్తయి 5 మరియు 19). [9]ఒక క్రైస్తవుడు అన్యులను వివాహము చేసుకొనిన యెడల అన్యుని మతం వివాహమును అపవిత్రపరచునని కొరింథీలోని కొంత మంది క్రైస్తవులు తలంచేవారు. అన్యుల మరియు వారి మతం వలన అపవిత్రపరచబడుట కంటే క్రైస్తవుల పాలుపొందుట వలన వివాహము పవిత్రపరచబడునని పౌలు వారికి అభయమిచ్చాడు. [10]అవిశ్వాసియైన దాంపత్యభాగస్వామి విడనాడిన యెడల ఒకరు మరలా వివాహము చేసుకొనుటకు హక్కు కలిగియుంటారా? ఈ ప్రశ్నకు ఇరువైపుల కూడా వాదించటం జరిగింది. అయితే, మరలా వివాహమునకు మరియు విడాకులకు క్రీస్తు ఒకే ఒక కారణమును ఇచ్చారు: జారత్వము. ఈ వచనములో జారత్వమును గూర్చి అనుకోవడం జరిగింది. క్రైస్తవ దాంపత్య భాగస్వామి జారత్వకారణమునుబట్టి కాక మరొక కారణమునుబట్టి విడనాడి మరలా వివాహము చేసుకొనిన యెడల అట్టి వారు జారత్వము చేసియున్నారు గనుక వివాహ భాగస్వామిలోని క్రైస్తవులు మరలా వివాహము చేసుకొనుటకు స్వాతంత్ర్యం కలవారైయున్నారు. ఈ దృక్పథాన్ని David Lipscomb, *A Commentary on The New Testament Epistles,* vol. 2, First Corinthians, ed. J. W. Shepherd (Nashville: Gospel Advocate Co., 1935; reprint, 1960), 102లో ఎత్తి చూపడం జరిగింది.

[11]Carl Holladay, *The First Letter of Paul to the Corinthians,* The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979; reprint, Abilene, Tex.: A.C.U. Press, 1984), 96. [12]బానిసత్వమును గూర్చిన పౌలు దృక్పథం ఆసక్తికరమైనది. బానిసలు బానిసలు గానే కొనసాగాలి మరియు తిరుగుబాటు చేయరాదు. వారు "దాని గూర్చి చింతించరాదు"; వారు బానిసలైనందున ఆందోళన చేయకూడదు. క్రీస్తునందు స్వతంత్రులైన వారు దాసులు (7:22); కావున వాస్తవానికి దాస్యత్వము అనేది సాధ్యమైతే తొలిగించుకొనవలసినది (7:23); మనుష్యులు స్వతంత్రులైయుండుట మంచిది (7:21). కావున పౌలు దాస్యత్వాన్ని చెడ్డదిగా భావించాడు. [13]Raymond C. Kelcy, *First Corinthians,* The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1967), 34. [14]1 తిమోతి 4:1–3ను కూడా చూడు. భ్రష్టత్వము సంభవించినప్పుడు మనుష్యులు "వివాహమును నిషేదింతురు" అని పౌలు చెప్పాడు. హెబ్రీయులకు 13:4లో వివాహమును ఘనముగా ఎంచవలనని రచయిత అన్నాడు.